ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక
ఆదివారం 1-2-1976

"స్పందన"

వర్షపు నల్లని కారు రోడ్డు. పక్కనుంచి పారడైజ్ మీదుగా వెళ్ళే మార్గం.

మలుపు తిరిగి, మెత్తగా సాగుతూంది ఫియట్.

డ్రైవరు చేతిలో స్టీరింగ్ వీల్ తిరుగుతున్నది.

అనూరాధ మనసులో ఎన్నో... ఎన్నెన్నో ఆలోచనలు...దేనికీ తగిన రూపం కల్పించలేకపోతూంది. ఆమె మనస్సు.

"మమ్మీ! మమ్మీ!" పిలుస్తూంది. ఆలంత.

మిర్రర్‌లోకి చూస్తున్న అనూరాధ తూలుతిరిగి వెనుకకు తిరిగింది. "ఏమిటీ!" అన్నట్లు ప్రశ్నించాయి కనులామెలు.

"మమ్మీ! నాకు...నాకు...భయం వేస్తూంది." 'తప్పు' అని తెలియక తనే చేసిన తరువాత తెలుసుకుని, తాని ఫలితం అనుభవించవలసి వచ్చినపుడు చెంలేగే బాధా తరంగం.

చూపు మరల్చిన అనూరాధకు మిర్రర్‌లో ఆలంత ముఖం వెనుకగా తన ప్రతిబింబం కన్పించింది.

"భయమా!...భయమెందుకూ!... ఇందులో భయపడవలసిన దేముంది! మూర్తి అంకుల్ దగ్గరికే వెళ్ళున్నాం కదా! ఆతనే చూస్తారు... నో!... మనస్సేం భయపడనక్కర్లేదు..." భయం తూడా భరించలేనిది గానే వుంటుంది మరి!

"మమ్మీ! మరి..." గొంతు పీడి వెలువలకు రాలేని మాట పూడుకుపోతున్నది.

"ఊఁ!... ఏమిటి. మరి!"...

తనని బంధం ఏర్పడటానికి ఒకరి మీద మరొకరు తప్పకుండా ఆధారపడాలి. 'నేను లేనిదే, తనకా పని జరగదు.' అనే భావన, 'తనులేనిదే, ఇది నేనెలా చేయగలను' అనేవూహ రెండూ యిరువైపులా వుంటే, యే పరిస్థితులూ, ఏ మాటలూ, ఏ మనిషీ అ బంధాన్ని విడదీయలేవు. ఆ రెండే లేనపుడు ఏవో అనర్థాలు బోటుచేసుకుంటూనే వుంటాయి.

అసహాయస్థితి ఆత్మీయతను అల్లయిందాలని చూసినా, దాని నివాస మెక్కడో తెలియక తికమకపడుతుంది ఆలంత, తల్లి విసుగును అర్థం చేసుకుని, దడదడలాడే గుండెదడను తగ్గించుకునే ప్రయత్నంలో... మాట అవ్వేసి, మరో పెపునకు తల త్రిప్పి చూస్తోంది, శూన్యంలోకి...

చిక్కడపల్లి పెయింట్‌రోడ్డు మీదుగా సాగుతోంది కారు. పై.యమ్.సి.ఎ. రెడ్డి కాలేజీ మలుపు తిరిగింది.

చుట్టూ ప్రహరీ గోడ...లేత నీలి రంగు పెల్లచేసిన చిన్నపెంజ మేడ ముందుకు వచ్చింది. వాచ్‌మెన్ గేటు తెరిచాడు.

పోర్టికోలో ఆగింది కారు.

క్రిందికి దిగింది అనూరాధ. "ఊఁ! దిగు" కళ్ళు కోపంగా జారిపోయి. వ్యక్తిలోని బలహీనత కోపాన్నో, నిరికితనాన్నో ఆశ్రయించింది.

"నాకు, భయమేస్తోంది మమ్మీ!.. అంకుల్.. " కసాయిముందునిల్చున్న మేక లో కన్పించే బెదురువంటిదే ఆలంతలోనూ కన్పించిందాక్షణంలో అనూరాధకు.

"ఊఁ! ... ఏమ్ అనదులే! ... పోన్‌లో నేను చెప్పాను. కోరికెచ్చుకున్నది. అనుభవించకతప్పదు!..." తల్లి శపించబడింటారు. తల్లి దృష్టి తగలదని అంటారు. బహుశా, యిదీ తగలదేమో!

అలవాటులేని చీరకట్టులోనికుచ్చిళ్ళ దగ్గరకు తీసుకొని దిగి వచ్చింది. ఆలంత.

ముందు అనూరాధ, ఆమెను అనుసరిస్తూ ఆలంత లోపలికి నడిచారు.

కర్టెన్ తొలగించి, "హలో, మూర్తి మార్నింగ్..." అంటూ సోఫాలో కూర్చుంది అనూరాధ.

'నెక్లో ఎనాలిసిస్' తిరిగేస్తున్న మూర్తి, ఎటుకదిలించుగా నవ్వాడు. "మార్నింగ్, గుడ్ మార్నింగ్!"... ఏమిటీ క్రొత్త రకం విషింగ్!..." అంటూ, పెపుకగా గుమ్మంలో నిల్చున్న ఆలంతను చూసి. దగ్గరగా వెళ్ళాడు.

"అరే, స్వీటీ! ఇక్కడే నిల్చున్నావేం!-కమిన్" బుజంపైన చేయివేసి సోఫాదగ్గరగా నడిపిస్తూ..."పిక్నిక్కు వెళ్ళవచ్చాక స్వీటీ చాలా కామ్‌గా అయిపోయింది కదూ. అనూరాధా?" అన్నాడు మూర్తి.

అనూరాధ ఏటువంటి సమాధానమూ యివ్వలేదు. పెడికల్ జర్నల్‌లోకి చూస్తూంది పోలిండి.

"బాట్! స్వీటీ! యుర్ లుకింగ్ బ్యూటీఫుల్ యిన్‌దిస్ శారీ! మీ అమ్మాఇలాగే వుండేది. నీ వయసులో..." "ఏదో మాట్లాడబోతున్న మూర్తి, ఆశ్చర్యంగా చూశాడు. ఆలంతా వైపు...వెళ్ళి వెళ్ళి ఏడుస్తుంది ముఖం చేతుల్లో దాచుకొని... అప్యాయంగా తల నిమురుతూ,

"ఏయ్ స్వీటీ! బాటీజ్ దిస్...తోండ్ తైర్ మై బైర్డ్..." చేతుల నుంచి ముఖం యెత్తి. "చూడు. నీకళ్ళు ఎలా అయిపోయాయో! ...ఏం భయం లేదమ్మా!. అనూంధా! నువ్విక్కడే వుండు. నేనివుదే వస్తాను!" అంటూ ఆలంతను లోపలికి తీసుకువెళ్ళారు.

ఇంజక్షన్‌తో నిద్రపుచ్చి, అనూరాధ కూర్చున్న హాల్లోకి వచ్చాడు. మూర్తి.

"ఏం, అనూ!...యిప్పుడు చెప్పు-ఏం చేద్దామనుకుంటున్నావ్."

"ఏముంది, మూర్తీ! రాత్రేచెప్పానుకదా. అంతా!..."

"అతనెవరో చెప్పిందా;స్వీటీ!..."

"చెప్పలేదు! చెప్పించాను. పైనలియర్ చదువుతున్నాడట వాళ్ళ ఫాదర్ లాయరని కాబోలు...చెప్పింది..."

"బసీ... "సాలోచనగా చూస్తూ" స్వీటీ చాలా భయపడుతున్నట్లుంది! ఏం చేస్తే బాగుంటుందనుకుంటున్నావ్..." అన్నాడు, మూర్తి.

"డాక్టరీవి! నీకు తెలియనిదేముంది..." అర్థోక్తిలో ఆగింది.

"నేను డాక్టర్ నైనా. నువ్వు తల్లివికదా!..."

చిన్నగా నవ్వి..."కాంట్ బిలీవ్! ...ఎయిటీఫిఫ్టీ కంప్లీట్ కాలేదు... అప్పుడే ఏందుకు!...ఇంకా కాలయావన జరిగితే...అదొక పెద్ద హెల్!...సో..." ఆపేసింది అనూరాధ.

"థర్డ్‌మంత్ కంప్లీట్ అయిందంటున్నావు కదా!...ఏబిల్స్ బాడీనా. పేషంట్ అనీమిక్‌గా కావచ్చు.అందుచేత..."

"ఆఁ...అందుచేత..."

"ఆ క్రూరవాడు తడిసవాడైతే, వెంటనే పెళ్ళిచేస్తే మంచి దనుకుంటాను. ఆతరువాత జాగ్రత్త పడవచ్చు..." డాక్టరుగా సలహాయిచ్చాడు మూర్తి.

నిట్టూర్చింది అనూరాధ.

"బాగుంది మూర్తీ...యీమాటలకి రాజేంద్ర ఒప్పుకోకపోవచ్చు అయినా అప్పటాలీ...ఒక లాయర్ కొడుకు... యింకా చదువుకుంటున్నారు! అవి ఏం సుఖ పడతుంది?...జితేంద్రలో సెటిల్ చేశాడు రాజేంద్ర. కానడాలో యింజనీరింగ్ కంప్లీట్ చేసుకుని రాగానే జతేంద్ర కిచ్చాలని అనుకుంటున్నాను.పో.. యీలోగా..."

మౌనంగా వుండిపోయాడు. మూర్తి.

"ఏం మూర్తీ...నీ వుద్దేశ మేమిటి. ."

"నా ఉద్దేశం మాకెలావున్నా... యీవివరం తెలిస్తే వాళ్ళైనా అనుకుంటారేమో! ...అయినా, స్వీటీ ఏమంటూంది?..."

"దానిముఖం!... అదేమంటుంది? మాకావుకదా, ఎలా బాధపడుతూంటో! వాళ్ళకు తెలియకూడదనే అనుకుంటున్నాను. తెలిసే అవకాశంలేదు.ఇంకో రెండు మూడు నెలలలో వస్తానను కుంటాను ఆ క్రూరవాడు...సో..."

"మనసుంది కనుకస్పందిస్తూంది" మనసులోనే అనుకున్నాడు మూర్తి.

"రాజేంద్ర బాంబే వెళ్ళాడు. అతడికి తెలియదు. ఈ నెలంతా అక్కడే వుంటాడు అనుకుంటాను. ఈ లోగా...కన్నతల్లివి.నువ్వూ శపించకు! నువ్వు బలవంతంగా పెళ్ళిచేసినా, నువ్విచ్చే అన్ని అంతస్తులలో ఆత్మీయత కొరవడే అలమటించే...అవకాశం యివ్వకు అనూ! నువ్వు భారమే అనుకుంటే...మీ అంతస్తుకు చిన్నతనమే అనుకుంటే...స్వీటీ బాధ్యత నేను తీసుకుంటాను!..."

ఎన్నడూ మాటలు పెంచని మూర్తిలో ఆవేశం ఎన్నో మాట్లాడిస్తూంది...

"ఇది...గతాన్ని గుర్తు చేయడం కాదు. అనూ...ఆ గతమే మన కళ్ళ యెదుట స్వీటీగా కదలాడుతుంటే మరచిపోలేక పోతున్నాను... ఇటీజ్ జస్ట్ ఎ కాల్ యిన్ మై మైండ్!... ఎట్సాల్!..."

"సారీ* మూర్తీ! *నువ్వు ఏ కోమూడ్‌లో మాట్లాడుతున్నావ్! ...నిజాం ల్ బేరిట్!...ఇక వెళ్ళమన్నాను మూర్తీ!...దాన్ని తరువాత పంపించు దానికి యింటికి వెళ్ళాలనిస్తే!..." సమాధానం కోసం ఎదురు చూడకుండా వెలువలకు నడిచింది అనూరాధ.

బిల్లివంగా చూస్తున్న మూర్తి

(మిగతా 5వ పేజీలో)

'ఆశంసి'

దాన్ని మామూలు మనిషినిచేయాలి... ఆ...తరువాతి..." అనూరాధ మాట్లాడుకునే మూర్తివంక చూస్తూంది ఏమాత్రం ఆసక్తి కనబరచని మూర్తి ముఖంలో మార్పును గమనిస్తూండిపోయింది.

మూడు క్షణాలు నిశబ్దంలో గతించాయి.

'అనూ!...స్వీటీకి యిలా కావడం నీకేమీ అనిపించడంలేదా!... మళ్ళీ ఒకసారి. పద్దెనిమిది సంవత్సరాల క్రితంనాటి సంఘటన తర్వితరర్వణంగా అదేమోస్తరుగా. యింకొక క్రూరవాడికి యివ్వాలనుకోవడం... ఓహ్!...ఏమిటీ అనూ, కాలం నీ వృక్షకుంలో మార్పును తేలేదా!..."

మూర్తి మాటతీరును, ఆలంత విషయం తెలిసిన తరువాత ఆతగాడిలో మార్పును గమనిస్తున్న అనూరాధలో...యీప్రశ్నలు చదనం కలిగించాయి ఉత్కిప్తపడ్డట్లుగా చూసింది.

"మూర్తీ!...ఆ వివరం మెందు కిప్పుడు!...నో...గుర్తు చేయకు ప్లీజ్..."కిటికీ మార్గపు స్పందనగా"

"నిజం అనూ! స్వీటీని చూస్తుంటే, నేను ఎంత దురదృష్టవంతుడినో అనుకుంటాను. కాని నువ్వా అవకాశం నాకివ్వలేదు. అయినా, నిన్ను దోషిగా నిలబెట్టే సాహసం చేయను. లెట్‌బీ!...అదంతా గతం!...గతించిన వరసిన, గతించిన, గతం...ఒక్కటి గుర్తుంచుకో, అనూ...తప్పు అనేది తెలిసే చేసినా, తెలియక చేసినా దాని ఫలితం వెన్నంటుతుంది. ఒకనాటి సంఘటనే మళ్ళీ నీ ఎదుటికి వచ్చింది ఆ నాడు తల్లిదండ్రుల అతిగారాబం నిన్నుప్రక్కత్రోవలు పట్టిస్తే.యినాళమి నిర్లక్ష్యం. అదంబరాలు స్వీటికి అన్యాయం చేశాయి. సంఘం దృష్టిలో నేను తండ్రిని కాకపోయినా, స్వీటీ శ్రేయోభిలాషిగా నేనుకోరేది ఒక్కటే-నువ్వు అనుభవించే కృత్రిమ జీవితాన్నే స్వీటికి బాధంగా విరందకు... ఆ క్రూరవాడిని, డబ్బులేదని యీసడించకు. మనను విలువ తెలుసుకో! మంచి అన్పించితే ఆరెండు ఏసి జీవితాలనూ ముడివెయ్. తెలిసీ తెలియని వయసు తప్పటడుగులు వేయించిన, విశిష్టములును నైయున్నవి శతక వాఙ్మయములో వీరు శతకకవిత్రయముగా కీర్తింపబడుచున్నారు.

నాటినుండి నేటివరకు దాదాపు ఎనిమిదివందల సంవత్సరములలో తెలుగు శతక ముత్తరోత్తరాభివృద్ధి నొంది కాలక్రమమున పేనకకొంత పోకడలను సంతరించుకొన్నవి. భక్తి, నీతి, శృంగార, వైరాగ్యశతకములే గాక అపితీస శతకములు కూడ వ్రాసినవాడున్నారు.

కవిచౌడప్ప శతకము నీతికి,బూతునకు ప్రతిబింబము. అపితీసదోరణిలో సంపుటమును. వక్తులను తూర్పార పట్టిన వాడతడు.అలాగే వేమన కూడా తన కాలమునాటి సంపుటమును నిర్దాక్షిణ్యముగ విమర్శించెను.

పై శతకములకు ఏమాత్రముతీసిపోక శతకవాఙ్మయములో ఒక ప్రత్యేక స్థానమాక్రమించుకొంటున్న శతకము శ్రీ మామిండ్ల రామగోడుచే విరచింపబడిన కవి గోడప్ప శతకమంటే సాహసానమకాదు. "కవి గోడప్ప శతకము" "కవి చౌడప్ప" శతకమును బోలియున్నది. ఇందులో నీతులు,బూతులును గలవు. ఇందులో నీతులు మాత్రమే పరమైన హాస్య ధోరణిలో గూర్చబడినవి. నాగరికత కాలవాలమైన నేనిమాటలు. హోటళ్ళు, ఆఫీసులు, క్లబ్బులు మొదలైనవాని యందుగల అవకతవకలను దమత్కారముగ విమర్శించిరి.

చందో వ్యాకరణాలంకారాది సంప్రదాయములను, భాషా సారస్వతమునందును శ్రీ రామగోడుకు గల ప్రతిభ ప్రతి కందపద్యము చెప్పుచున్నది.

ఖ్యాతిదనుడు చౌడప్ప
బూతుల నీతులకు నవ్వు
పుట్టించెను నే
నీతులతో నవ్వించెడి
కైత లిలించి ముదాన కవి
గోడప్పా!

చౌడప్పగారు బూతులను, నీతులను జోడించి కవిత వ్రాశారు. నేను మాత్రం అలాగాదు. నవ్వును పుట్టించెడి నీతులను మాత్రమే వాక్కవిత ద్వారా ప్రవోదిస్తానంటాడు కవికోకిల

(మిగతా 5వ పేజీలో)

భారతీయ వైద్యానికి ప్రోత్సాహం

బి. యల్. నర్సింహులు

ఆంధ్రదేశపు తొలితెలుగు రాజులలో మొదట పేర్కొనదగిన వారు సవనాదసిద్ధులు రెడ్డిరాజుల కాలమున అనగా క్రీ.శ. 14వ శతాబ్ది ప్రాంతమున ఆయుర్వేదము, జ్యోతిషమునకు రాజాదరణ లభించినది. పెద కోమటి వేమారెడ్డి ప్రభుత్వమున శ్రీనాథకవి విద్యాధికారిగాయుండి అప్పటి పేరుగాంచిన ఆయుర్వేద వైద్యుడైన భాస్కరాచార్యునకు పొన్నుపల్లి గ్రామమును ఇప్పించెను. తంజావూరి నాయకులకాలమున అనేకవైద్య గ్రంథములు రచించబడి ఆయుర్వేద వైద్యమునకు ప్రజాదరణ కల్పించబడినది. అనేక శాసనములు ఆనాటి రాజులు వైద్యవిద్యాప్రచారమునకుచేసిన కృషిని చాటుచున్నవి. ఇందుపేర్కొనదగ్గ శాసనము అగ్గయ్యపేట స్థాన. నాగార్జున శాసనము క్రీ. శ. 2వ శతాబ్ది. వీరబోళ అతురాలయ శాసనము 11 శతాబ్ది పులకాపుర శాసనము 11వ శతాబ్ది. నండలూరు శిలాశాసనము 12వ శతాబ్ది. ముప్పటూనాటి యక్కలపూడి శాసనము, పరహిత సంత్రప్రకరణం 14వ శతాబ్ది. పొన్నపల్లి శ్రామశాసనములు 15వ శతాబ్ది. అనిశెట్టి కలువచేరు శాసనము 15వ శతాబ్ది. పాలకొల్లు శాసనము 13వ శతాబ్దము. నదాశివరాయల నాటి శాసనము. అశ్వవైద్య పండిత ప్రకరణ 16 శతాబ్దము వీటి మూలమున అతి ప్రాచీనకాలమునే ఆంధ్రదేశమున వైద్య సౌకర్యములు తక్కువగా నుండెడివనియు తెలియుచున్నది.

ఆంధ్రదేశమున ప్రఖ్యాతి పొందినటువంటి వైద్యులు సిద్ధనాగార్జునుడు ఈయన లోహశాస్త్రము, రసరత్నాకరము, కక్షపుటతంత్రము, ఆరోగ్యమంజరి యోగసారము, రసేంద్రమంగళము, రతిశాస్త్రము, రసకక్షపుటము, సిద్ధనాగార్జునీయము రచించెను.అష్టనమంత్రిచాడు ధర్మయును శ్రీనాథ పండితుడు పరహిత సంహితము. ఇందుకంటే వల్లభాచార్యులు వైద్య చింతామణిని, బసవరాజు బసవరాజీయమును, నిత్యనాథ సిద్ధుడు రసరత్నాకరము, తుమ్మూరి శరభరాజు శరభరాజీయమును రచించిరి.

ఆంధ్రదేశమున సంపూర్ణముగ యవన, హూణ పరిపాలన ప్రాబల్యము హెచ్చైనకాలంలో రాజసంస్థానములు పన్నగిల్లినకొలది ఆయుర్వేద ప్రాభవము అంతంపడజొచ్చెను. క్రీ శ. 20వ శతాబ్దారంభమున ఆయుర్వేదపునరుద్ధరీకరణము మొదలైనది దీనికి ముఖ్యకర్త దివి గోపాలాచార్యులుగారు. వీరు చెన్నపురియందు ఆయుర్వేద కళాశాలను స్థాపించి అనేక అగ్రగణ్యులగు వైద్యులను పట్టభద్రులను గావించిరి తరువాతి కాలములో డా॥ ఆవంట లక్ష్మీపతిగారు, శతావధాని పండితవేదాల రామానుజస్వామిగారు, ఆయుర్వేదమును ప్రచారము చేసిన వారిలో అగ్రగణ్యులు ఆంధ్రదేశమున ఆయుర్వేద కళాశాల వ్యవస్థాపకులలో పండిత రాధాకృష్ణశర్మ హైద్రాబాదు కళాశాల వ్యవస్థాపకుడిగా గణనీయులు అట్లే విజయవాడ కళాశాల వ్యవస్థాపకుడు పండితవోరి రామశాస్త్రి. గుంటూరు ఆయుర్వేద కళాశాల వ్యవస్థాపకుడు పండిత దివి రంగాచార్యులుగారుడు. పరంగల్లు నందలి అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల వ్యవస్థాపకులు పరంగల్లు ఆయుర్వేదాభిమాన సభ్యులు ముఖ్యముగా గణనీయులు.

ఆయుర్వేదము మిక్కిలి శాస్త్రీయమైనటువంటి శాస్త్రము ఈ శాస్త్రమును క్రమపైనపద్ధతిలో అభ్యసించుటకు ముఖ్యము ఇది కేవలము భౌతిక శరీరమును గురించి తెలుపు శాస్త్రమేకాక ప్రతివ్యక్తి అనుభవించదగిన నడవడికకు, నాగరికతకు మార్గదర్శియైయున్నది. మనదేశములో గ్రామసీమలయందు నివసించు గ్రామీణులకు పల్లిహితమైనదీశాస్త్రము జ్ఞానపడగేయమములోను, స్త్రీల పాటలలోను ఎంతో విగూఢమైన శాస్త్రమును పారంపర్యముగా దాచిపెట్టబడినవి సమ్యంగా చిన్న పిల్లలు తెల్లవారగనే లేచి ఆడుకోవాలని, ఆడుకొని ఆవు పాలు తాగాలని అవిరళంగా తాగితే శరీరము పెరుగుతుందని చెప్పిన పాటలు, కంటికి కాటుక పెట్టుటవలన వచ్చే ఉపయోగము, విరిగిన కాలికి మందు, అతీర్థానికి ఉపాయములు, బాలింత చికిత్సలు మొదలగునవి జ్ఞాన పదగేయాలలోవున్నవి. మనప్రాచీనులు ప్రజల ఆరోగ్య రక్షణకై వారి

(మిగతా 5వ పేజీలో)

కవిచౌడప్ప శతకము

సంస్కృత కన్నడ భాషలందు వెలువడిన స్తోత్ర శతకముల ప్రభావమున తెలుగులో శతకరచన మొదలైనది. తెలుగులో మకుటాత్మక స్తోత్రరచన కాద్యులు నన్నయ్య.

భామహ, భామన, దండి, విద్యానాథులు మొదలైన ప్రాచీన సంస్కృత కావ్యకారులు లెలెరుసు ఈ ప్రక్రియను శతకముగ నేర్కొనలేదు. ఆంధ్రవాఙ్మయ చరిత్రకారులు, విమర్శకులును శతకములను పరిశీలించి శతక లక్షణములను నిర్ధారించిరి. వృత్తియమము, ముక్తకస్వభావము. ఆత్మాశ్రయ కవితాధర్మము మున్నగునవి శతకమునకు ప్రధాన లక్షణములు

నిమ్మల అర్జునగౌడు

పన్నెండవ శతాబ్దమున జీవించినమల్లికార్జున పండితారాధ్యుడు ప్రథమాంధ్ర శతకకర్త గౌరవస్థానం మొందుబడుటకు భావితరులకు మార్గదర్శకమై శతకవాఙ్మయమున మకుటమువేసి మహారాజుగ మన్నన లందుకొనుచున్నారు.

తెలుగులో వెలువడిన మొదటిశతకములన్నియు శివభక్తి ప్రధానములు. మొట్టమొదట శివభక్తులే శతకములను ప్రారంభించినట్లు. శివతత్వసారమును బట్టి తెలియుచున్నది. శివభక్తి శతకములలో మల్లికార్జున పండితుని శివతత్వసారము, యథాశక్తుల, అన్నమయ్య, పాలకురికి సోమనాథుని వృషాధిపశతకము లాద్యములును

హరిశ్చంద్రప్రసాద్

తమిళ భాష మిగిలిన అన్ని భాషల కంటెను ప్రాచీనముగా నెంచబడుచున్నది. ఆదికవి నన్నయ తెలుగులో వ్రాసిన మహాభారతము వెలువడియుండుటచే తెలుగుకంటె కన్నడము ప్రాచీన భాషగా పేర్కొనవచ్చును.

ముందుగా తమిళభాషలో వెలువడిన రామాయణ, భారతములను గూర్చి విశ్వాత్రముగా పరిశీలింతము. 'తమిళ సాహిత్యం' అను వ్యాసంలో తల్లావాధాకృష్ణశర్మగారు కంబ రామాయణ గురించి వ్రాసిన అభిప్రాయము గమనింపతగినది. కంబరు మూడవ మకుటంగ బోధని అస్థానకవి.

"కంబని కృతులలో పేర్కొనతగినది రామావతారం అను నామాంతరం కల రామాయణం. వాల్మీకి రామాయణము ననుసరించినదే కణ్వ రామాయణం తెలిసినది. అట్లని ఇది వాల్మీకి కృతికి అనువాదం మాత్రముకాదు."

కంబరామాయణంలో మూలమునకు భిన్నములైన కొన్ని ఘట్టములు కలవు అని మన పరిశీలనకు తగినవి.

1. సీతాహరణమునకు పూర్వమే సీతారాములు ఒకరి నొకరు ప్రేమించుకొనుట.

2. అగస్త్యాశ్రమము నుండి పంచవటికి పోవునపుడే మార్గమునందుఖరుయుద్ధమును సందించుట.

3. రావణుడు పర్ణశాల సహితముగా సీతాపహరణం చేయుట.

4. కైకేయిని రామునిదూషణతో కూలదతుండుట. ఇవి మూలమునకు భిన్నములైన ఘట్టములు.

కంబుడు రామాయణమునందు శ్రీ పాత్రలను ఉదాత్తములుగా చిత్రించెను. రావణుని కేదాధ్యయనపరునిగా గాయకునిగా, వైణికునిగా పేర్కొనెను. రామాయణమునందు ఏవాడిగ్రస్తమైన వాలి వధను కథంతు సమర్థించెను. 15వ శతాబ్దమునందు పిలిపుత్తూర్ అనునతడు తమిళమున భారతమును రచించెను. ఆ భారతమునకు పిల్లి భారతమను పేరు కలదు. ఇందు 10 పర్వములే కలవు. మిగిలిన పర్వములను నల్లాప్పిళ్ళై కవి పూర్తి చేసినట్లు తెలుస్తున్నది.

తెమిళభాషలో వెలువడిన కంబ రామాయణములోని మార్పులు కవి అనని కొలానుగుణముగా చేసియుండెనని మనం అనుకోవచ్చు. తమిళం తరువాత కన్నడ భాషలో వెలువడిన రామాయణ, భారతములను పరిశీలింతము.

కన్నడ సాహిత్య చరిత్ర అను గ్రంథమున శ్రీ గడియారం రామకృష్ణ శర్మగారు తమ అభిప్రాయమును ఇట్లు పేర్కొనిరి.

"కన్నడ కవులందరికీ ఆదికవి సమ్రాట్ పంపమహాకవి. ఇతనికి ముందు కన్నడ కావ్యములు రచింపబడియున్నను అవి దొరకనందునఇతని కావ్యమే ఆదికావ్యం"

పంప మహాకవి 10వ శతాబ్దమున వేములవాడనెలిన 'అరికేసరి' ఆస్థాన కవీశ్వరుడై, మహాయోధుడై ప్రసిద్ధి నొందెను. పంప మహాకవి విక్రమార్జున యుద్ధమను పేరిట మహాభారతమును వ్రాసియుండెను. ఇతడు తెన భారతమునుఅనుసరించక పైదికభారతమును అనుసరించెను. ఆశ్రయదాత అరికేసరిని అర్జునునితో పోల్చి భారతమును అనేక విషయములుగా మార్చివేసెను.

పంపకవి విక్రమార్జున యుద్ధమను పంపూ కావ్యముగ వ్రాసెను. ఇతడు

(మిగతా 4వ పేజీలో)

దక్షిణ భారతసాహిత్యములో రామాయణ భారతములు

భారతదేశములో దక్షిణ ప్రాంతమున గల, ఆంధ్రప్రదేశ్, కర్నాటక తమిళనాడు. కేరళ రాష్ట్రములను దక్షిణాది రాష్ట్రములుగా వ్యవహరించుట పరిపాటి. భాషా ప్రాతిపదికపై భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణము జరిగినది. ద్రావిడ భాషా కుటుంబమునకు చెందిన తమిళ, కన్నడ, మళయాళ తెలుగు భాషలు మాట్లాడు జనులు. ఈ ప్రాంతములో నివసించుటచేవీరిని ద్రావిడులనియు, ఈ భాషలు ద్రావిడ భాషలను వ్యవహారము గలవి. అగ్రశకముగా ఈ రాష్ట్రాలు సన్నిహితములై యుండుటచే, దక్షిణ భారత భాషలు ద్రావిడ భాషలను విషయము సువిదితమై యున్నది. ఒకే భాషా కుటుంబమునకు చెందిన ఈ భాషల ఉత్పత్తి గూర్చి పర్యవక, ఈ భాషలలో వెలువడిన రామాయణ, మహాభారత కావ్యములను దిఙ్మాత్రముగా పరిశీలించుట ఈ వ్యాస లక్ష్యము.

దక్షిణ భారత సాహిత్యములో వెలువడిన రామాయణ, భారత కావ్యములకు మూలం, వ్యాస, వాల్మీకి విరచితములైన భారత, రామాయణములే! అయితే కాలానుగుణంముగా, ఆయా కావ్యాల్లో కొన్ని చేర్పులు, కొన్ని మార్పులు జరిగినవి. అయితే ఈ మార్పులు, చేర్పులు ఊహించలేనంతగా జరిగినవి. అందువల్ల ఈ గాథలు యథార్థములా? లేక పుక్కిటి గాథలా? అను సంశయమునకు దారి తీయుచున్నది. మూలము ననుసరించి, వ్రాసినవైన రామాయణములు, భారతములు కూడా లేకపోలేదు.

ప్రాచీన కాలముననే మూలద్రావిడమునుండి తమిళం, కన్నడం, మళయాళం, తెలుగుభాష విడివడినవి. తమిళంలో మనకు కావ్య వాఙ్మయం క్రీస్తు పూర్వమునుండి లభించుటచే

(మిగతా 5వ పేజీలో)

తెలను పరీక్షించండి.
గుణమును పరీక్షించండి.
ఏమారు ఈ నెల కొనుటకై దుకాణమునకు పోవునపుడు, మా సబ్బుపొడి వెలను వేరే ఉత్తమమైన సబ్బుపొడి వెలలతో పోల్చుటకు మరచిపోకండి.
ఏమా డబ్బుకు శ్రేష్ఠమైన సబ్బుపొడి పొందుతున్నారని ఒక పాయింట్‌ను నిరూపించండి.
పాయింట్
అతి నాణ్యమైన బట్టల సబ్బుపొడి
వెల పట్టి
పన్నులు చేటునుంచి చేటుకి వ్యత్యాసం ఉండుగనుక ప్యాకింగ్‌మీద చూపబడిన వెలకు పన్నులను చేర్చలేదు. హైదరాబాదులో అమ్ముడు వెలలను (పన్నులు చేర్చి) ఈ క్రింద ఇవ్వబడినవి—శ్రేష్ఠమైన సబ్బుపొడిలతో పోల్చగల పాయింట్ అప్పటికి తక్కువ చర గలదు.

పాయింట్	750 గ్రాం	550 గ్రాం	200 గ్రాం
ప్యాక్ వెల (పన్నులు లేక)	8.90	6.80	2.63
మీకు అలరుగా తుంచవలసిన వెల (పన్నులు చేర్చి)	9.33	7.13	2.76

మైసూర్ స్యాండల్ సోప్ తయారు చేయువారిచే
పాయింట్
తయారు చేయువారు
మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్
బెంగుళూరు

"స్పందన"

(శివ పేజీ తరువాయి)

చూపులు ఆమెను వెన్నంటాలు కొన్ని క్షణాలు!...

కారు సాగిపోతోంది.

వచ్చినప్పుడున్న మన స్థితితో... యిప్పుడు ఎంతోమార్పు! అప్పటి అ మనస్థితికన్నా యి ప్పు టి యీస్థితిలో మానసిక పంపలనం ఉత్కృష్టమైనది.

నీటుకు అన్నిన తంలో...నీ లో ఆలోచనలు తీరం తాకిడికి తిరిగి వెనుకకు మరలుతున్నాయ్.

"మూర్తి యింకా ఆనాటి సంఘటన గుర్తుంచుకున్నాడా! !... తనను మార లేదేమ ని ప్రశ్నించుకోకోనీ, తనలో ఏం మార్పు చేసుకున్నాడు!... అప్పటికీ ఇప్పటికీ అదే మనస్తత్వం మారని నిర్మలమైన, నిశ్చలమైన ప్రశాంతత్వం. ఇన్నేళ్ళ తర్వాత, యీ రోజున... అప్పటి సంఘటన గుర్తు చేస్తూంటే... ఏదో అలజడి... అతడిలో స్పందనకు కారణమేమో!..

ఆ రోజు...

నాన్న తన వివాహం నిశ్చయం చేయమన్నారని చెప్పిన రోజున...

తనదైనదేదో, తనకు దూరమై పోతుందే, మనసును లొలిచివేస్తున్న ఆ రిరో... అంటున్న మూ రిలో... ఎంతో నిజాయితీ!

"నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను అనా! అలా అని మీ నాన్నతో చెప్పు! ప్లీజ్... నేను పేదవాణ్ణే అయినా, కొద్దిరోజులలో ఎమ్. ఎస్. పూరి కాగానే, ప్రొఫెసర్ సహాయం చేస్తా నన్నారు... నన్ను ఒంటరివాడిని చేయకు అనా!..."

... ...

నాన్నతో చెప్పే ధైర్యం తనకు లేదు.

అంతే కాకున్నా, వివాహానికి అప్పట్లో మనిషిని. మనసును చదివే జ్ఞానం, అర్థం చేసుకునే వివేచన తనకు లేవు! కనుకనే, లేఖకూ మా రిని త్రోసి పుచ్చి, నాన్న పంపిన యింటికి వెళ్ళి పోయింది.

రాజేంద్ర... తన భర్త!

తొలి రేయి చేరవచ్చినవుడు... ఏదో భీతి మనసును తొలిచివేసింది. పెదరు సుడులు తిరుగుతున్న అనుభూతి.

ఆ రేయి గడిచిపోయింది.

కాని, తరువాత, తరువాత ... ఏదో భయం ... కళ్ళు తిరిగినట్లు... పెదరు పని చేయనట్లు ... ఏదోలా పుండేది!.

'ఎపిలెప్సీ' రిపోర్టు యిస్తూ పరిచయమైన డాక్టర్ మూ రి!

గారెనాల్‌లో బాల్యలోకోపశమనం తెలియజేసిన డాక్టరు- మూ రే! కానీ, ఏదో అసంతృప్తి అంతంతెలియనిదీ అంతం కానిది!

కామిరుపురూ ఒకరికొకరు అపరిచితులుగానే మిగిలారు రాజేంద్ర సమక్షంలో.

మూ రి అంటే నమ్మకం కుదిరిన రాజేంద్ర, మూ రినే ఫామిలీడాక్టరుగా గౌరవించి ఆహ్వానించేవారు.

అతడి ఆధ్వర్యంలోనే 'ఆడపిల్ల' పుట్టింది.

ఏడు నెలలకే పుట్టింది కనుక బలహీనంగా వుందని రాజేంద్ర, తన మానసికాందోళనకే బిడ్డకు సరైన ఆరోగ్యం యివ్వలేదు కనుక, నెలలు నిండిన తరువాత పుట్టినా, అలా వుందని తను అనుకున్నాడు.

'అజంత' అని పేరు పెట్టాడు, రాజేంద్ర.

మూ రి 'పాప'కు అంకుల్.

రాజేంద్ర అంటే మధ్యావం. ఇది వరకటి భయంస్థానే అక్రమించింది. తనూ ఏ కారణం చేతనో దూరమై పోయాడు.

తరచుగా వచ్చేవాడు మూ రి. పాపను మక్కువగా చూచుకునేవాడు. తండ్రి తెలిసిన, మూ రిదగ్గర చేరక ఎక్కువ పాపకి!

సిటీలో క్లబ్బులో మెంబరు రాజేంద్ర లైఫ్‌టైమ్ మెంబర్‌గా మారాడు. డేలిమిమ్యాంగ్ వ్యాపారంలో వాటి స్టుడియో విలువ కడుతూ. తన జీవితపు విలువను తెలుసుకోలేక, కేవలం ధనార్జన కోసం చేరవచ్చే రేపరేలకు దాసిగా, క్లబ్బులలో కాలం వెళ్ళబుచ్చుతూ, దూరం అయిపోయాడు.

వ్వ... రాజేంద్ర 'తన' వాడు కాదు...

మూ రికి తను దేవుడు కాదు!...

విధాతలుపొంకకపోయినా, తనకూ రాజేంద్రకూ మధ్య 'ఏదో' లేదు!

వాడిపోయిన రాలని సుమాలు - రెమ్మనుంచి విడివడటం ఎంతోదూరం లేదు!...

మూ రి మాటలలో నిజం వుంది. బ్రతుకులో చేదును చ వి చూ సి న మూ రికి జీవిత సత్యాలు తెలుసు!

ఇన్ని సంవత్సరాల తరువాత, యీఆత్మపరిశీలన తన జీ వి తా న్ని ప్రశ్నించం చేయలేదు!...

అది తనకు తెలుసు.

తనకు లభించని అతీయత, అనురాగం జైవాహికజీవితపు అనుబంధం ...కన్నబిడ్డలమీద మమత అజంతకు అందింద గలిగితే ఆపైన యిన్నేళ్ళు నిరర్థకపు జీవితం సమసిపోయినా ఫరవాలేదు...

కారు పోర్టికోలో ఆగింది తూడా గమనించలేదు అనూరాధ, త్రైవరు తలుపు తెరిచేవరకూ !... తరువాత లేచి లోపలికి నడిచింది.

ప్రవీణ్ కూర్చుని వున్నాడు... అతడు రాజేంద్ర పర్సనల్ సెక్రటరీ.

అనూరాధను చూడగానే లేచి నిల్చున్నాడు. పలుకరింపుగా నవ్వి "విష్" చేశాడు.

మనసు అనందింపలేని చిరునవ్వు పెదవుల మీదకు వచ్చింది. "ఏమిటీ విశేషం" అన్నట్లు చూసింది అనూరాధ. అర్థంటు పనుంటే తప్ప ప్రవీణ్‌ను యింటికి పంపించడు రాజేంద్ర...

"స్మగుల్‌గుడ్స్ నేరంమీద కస్టమ్స్ వారి కస్టడీలో రాజేంద్ర వున్నాడు. అది తెలియజేయాలని వచ్చాను. అక్కడే క్లబ్ వ్యవహారంతూడా ఏదో కేస్ నడుస్తుందట... మిమ్మల్ని రెండు రోజుల్లోగా అయిదుగార్కిలకవమన్నాడు."

మాట ఆగిపోయింది. మ ని షి వెళ్ళిపోయాడు.

మనసును, మనిషిని అచేతనం చేయగలిగిన శక్తి ఏ కొందరికో వుంటుంది. జీ వి తా న్ని క్షణాలపాటు శాంతికి చేరువ చేయగలిగిన శక్తి... ఏ ఒక్క సంఘటనకో మాత్రమే పురుటుంది!

నిశ్శబ్ద నిశీథిలో శూన్యంలావుంది అయిల్లంతా! పిరుగుపాటు అనంతరం పాడుబడిన ప్రదేశంలా...భరించలేని ఏకాంతం...!"

లాయర్ లదార్యకి తయల్ చేసింది అనూరాధ. "వీలుచేసుకుని వెంటనే రమ్మని పిలిచింది.

రాజేంద్రకు తరచుగా ఆయన అవసరం కన్పించేదేమో. ఇద్దరూ కతిసే వారు. ఆయనకూ రాజేంద్రలోని బలహీనతలు తెలుసేమో నన్పించేది అనూరాధకు అప్పుడప్పుడూ. 'లా' నేర్పిన తెలివి తేటలతో రాజేంద్రను చిక్కు ముడులనుంచి విడదీసి, తనకు కావలసినది నేర్పుగా తీసుకునేవారు. అయినా ఆ యిద్దరిమధ్య ఏదో మూడో కంటికి తెలియని సీక్రెట్ కార్పర్స్...

లాయర్ వచ్చాడు...

అనూరాధ ఏ విషయమూ చెప్పనక్కర్లేకుండానే, తానే అన్నీ విన్పించాడు. అజంత పేరిటవున్న ఆ భవనం మినహాగా, బాగుల దోపిడీ పోను మిగిలిన అన్నీ ప్రభుత్వపరం కావచ్చునని, రాజేంద్ర తానుగా తన ఆ స్తి వ్యవహారం చూసుకోకపోవడమే కారణమని చెప్తూ...సానుభూతివ్యక్తం చేశాడు.

సానుభూతి కాదు...పరిష్కారం! సమస్య పరిష్కారమయ్యే మార్గం కావాలి. అనూరాధకు!

తాను చేయగలిగినది ఏమీలేదని. అయినా తన 'అండ' వుంటుందని అన్నాడు.

నిజమే!... ప్రతిఫలం యివ్వలేని వారికి, న్యాయాన్ని కొనలేని వారికి. న్యాయం అందుబాటులో వుండదు!...

లాయర్ వెళ్ళిపోయాడు.

మళ్ళీ ఒంటరిగా... అనూరాధ!

మనసు వేగిపోతున్నది. హృదయస్పందన అధికమౌతున్నది. కంఠతడి ఆలువారుతున్నది.

వేదనం కాదు! బలహీనతా కాదు!

ఎంతో ఉన్నదనుకున్న జీవితాన, ఏమీలేని తెలిసినకథాన, అలజడితో సాగేఆలోచనా తరంగాలలో అవేదన... ఆ రి...!!

రేయి ముగిసే వేళకు... తుఫాను వెలిసిన అనంతరం ... ప్రకృతిలోని నిరిప్తత వంటిదే, అనూరాధలోనూ చోటు చేసుకుంది. ఏదో నిర్ణయం చేసుకుంది!

మనసుకు మాటలతో పనిలేదు.

కాని భావాలు వెలువరించేటందుకు భావ అవసరం. కాగితమూ, కలమూ తీసుకుంది అనూరాధ.

మూ రీ!

జీవితం విలువ. వయసుపై బడే కొద్దీ అర్థమవుతుందనుకుంటాను. గతం నిర్మించిన పునాది గట్టిది కాకుంటే, భవిష్యం ఎలా నేలరాలి పోతుందో నా జీవితం నేర్పిన అనుభవం వల్ల తెలుసుకో గలిగాను. అందుకాధారం...నువ్వే మూ రీ! అందుకే నేను నిర్వచించలేని వాక్యతలు నీకే ఒప్పగించివెళ్ళిపోతున్నాను.

ఎక్కడికి?...నేను అవసరం లేని యీ చోటికి దూరంగా అనంతంలోకి!

సంఘం దృష్టిలో యిద్దరం భార్యాభర్తలం! కానీ, నాకూ, రాజేంద్రకూ మధ్య ఎన్నో అగాధాలు! 'అజంత' పుట్టినపుడు, ఇక జీవితంలో మరో బిడ్డకు తల్లినయే అవకాశాన్ని కోల్పోయానని రాజేంద్రకు తెలుసు...నాపట్ల అలక్ష్యం రాజేంద్రలో వుంది. అతడికి నా అవసరం లేదు!...

అజంతకు నీవున్నావ్ !...దానికి నేనక్కర్లేదు!...

ఈవిషయం తెలుసుకునేటందుకు నువ్వన్నట్లుగా, పద్దెనిమిది సంవత్సరాలు ఎట్లోంది...నాకు!

"అజంత"కు రాజేంద్ర యిచ్చిన యిల్లు, నాతండ్రిద్వారా నాకు వచ్చిన అకౌంటులతో.. నిన్ను గార్డియన్... నువ్వు కోరినట్లు, నీ కూతుర్ని నీకే యిచ్చి...జీవితం చాలిస్తున్నాను!...

తెలిసీ తెలియని వయసున కాలు జారిన పతితంగా, తల్లితండ్రుల అనురాగం తప్పించి నేను ఎవరి ప్రేమకు రాగాలు ఎదుగను. మూ రీ! నువ్వు యిచ్చిన నాకు తెలియక పోగొట్టుకున్నాను. కానీ అవి ఎంత అవసరమో, మృత్యుముఖంలో ఆఖరు క్షణాలలో తెలుసుకుంటున్నాను!

నువ్విచ్చిన సలహా నేనుఆచరించే అవకాశంలేదు. నువ్వో దానికి తరసుయిచ్చి భవిష్యత్తు చూపించు మూ రీ!

నా జీవితి కోరిక మన్ని స్తావు కదూ..."

అందరూ పున్నా—
ఏమీలేని అవాక
అనూరాధ.

మూ రి చేతులలో అనూరాధ ఉత్తరం స్పందిస్తోంది!

భారతీయ వైద్యానికి ప్రోత్సాహం

(శివ పేజీ తరువాయి)

సాంకేతిక జీవితాన్ని ఏ విధంగా తీర్చి దిద్దితారో వీటివల్ల తెలుసుకుంటి.

ఆయుర్వేద అధ్యయన కేవలము వ్యాధులను నివారించుటతోనే కాక మనిషిని సంతోషపరిచి ఉత్తమమగు జీవితమును పొందునట్లుచేయుట హామనుని ఒక యంత్రముగా నెంచక ప్రతివ్యక్తి యొక్క ప్రకృతిని గమనించి తదనుగుణ్యమైన చికిత్సను నిర్ణయించుట ఈ శాస్త్రముయొక్క ప్రత్యేకత. ఆహారము కేవలము శరీర పోషణచేయునదిగా ఎంచక బుద్ధిని కూడా ప్రభావితము చేయునదిగా ఈ శాస్త్రము గమనించినది కావున వృత్తి జీవులమనుబట్టి సాత్వికాహారము, రాజసికాహారము, తామసికాహారము నిర్ణయింపబడును. జీవిత ప్రమాణమును అధికము చేయుటకు వివిధ మార్గములలో అహింస, శాంతము ప్రధానమౌతాని, ఆహారము కాదనియు మనమును వృద్ధిచేయుటకుగల వివిధ మార్గములలో ఉత్సాహముకాని, శారీరబలము ప్రధానము కాదనియు, శరీర పోషణకుగల వివిధ మార్గములలో జ్ఞానము ప్రధానముగాని మంసాహార సేవన కాదనియు సంతుష్టికిగల మార్గములలో ఆత్మజ్ఞానము ప్రధానముగాని రసాయన వాజీకరణములుగావలెయు, శతుర్విధపురుషార్థములు సాధించుటకు బ్రహ్మచర్యమనకన్న మించిన దిలేదనియు తరకుడు చెప్పెను.

పరిశోధన

ప్రస్తుతము మనము ఆయుర్వేదము లేక తదితరములగు భారతీయ వైద్యములను శాస్త్రీయమని ఋజువుపడుచు కాలమును వ్యర్థపరచుటలో అర్థములేదు. ఇవి సశాస్త్రీయము లని శాస్త్రజ్ఞులైనవారు ఒప్పుకొనుచున్నారు. అయితే మనమువేయవలసిన పని ఏమనగా ఆయుర్వేదిమములేక తదితరమైన భారతీయ వైద్యవిధానము అందలి చికిత్సాపద్ధతులు కొన్ని కొన్ని అల్లోపతిక్ చికిత్సాపద్ధతులకంటే గుణకరములైనచో వాటిని ప్రచారముచేసి వాటియందు ఇంకను పరిశోధనలు జరిపి చికిత్సలయందు వైద్యాన్ని కలిగించాలి. దీనికొరకు ఇప్పుడు దేశీయ వైద్యము, హోమియోపతి కేంద్ర పరిశోధనామండలివారు అనేక ప్రదేశములలో వీటియందు పరిశోధన కొరకై కేంద్రముల నేర్పరచి అపారముగా కృషిచేయుచున్నారు. మన రాష్ట్రములో హైదరాబాదునందు ఆయుర్వేద ఆసుపత్రియందు పరిణామశాల మీదను, యూనాని కళాశాలయందు తరుణంనియంత్రణపైనను హైదరాబాదు నందలి యూనాని పరిశోధనసంస్థయందు శ్వేతకుష్ఠము బొల్లి మీదను, విజయవాడనందు ఆయుర్వేద ఔషధములు స్థాయీ నిర్ణయము పైనను, ఓషధుల సంగ్రహణము సర్వేక్షణయును, గుడివాడలయందలి హోమియో వైద్యశాలయందు కొన్ని వ్యాధుల మీదను తగు మండలి తరపున పరిశోధనలు జరుపబడుచున్నవి.

భారత ప్రభుత్వము మన ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ నాయకత్వమున సాంకేతిక విజ్ఞానమును ప్రజలకు అతి సన్నిహితముగా తీసికొని రావలెనని నిశ్చయించినది. ముఖ్యముగా గ్రామీణ ప్రజలకు వైద్య సౌకర్యములు, విద్యా సౌకర్యములు రెండును తక్కువే పాశ్చాత్య వైద్యశాస్త్రము సాంకేతికంగా ఎంత ఏరాకాలను అందుకొన్నప్పటికీ మనదేశపు గ్రామీణ ప్రజలకు ఇవి అందుబాటులో లేకుండా పోవుచున్నది. కావున ఆయుర్వేదమును తదితర భారతీయ వైద్యశాస్త్రములను ప్రోత్సహించుటవలన గ్రామములయందు వైద్యవసతిని ఇరోధికంగా కల్పించినవారమవుతాము. అంతేకాక ఈ భారతీయ వైద్యశాస్త్రము ద్వారా ప్రజల ఆహారమునందేమి; నడివడియందేమి, మంచి అలవాట్లను నేర్పించి సాంఘికక్షేమమును పెంపొందింపగలిన వారమవుతాము. కావున పర్యటకత్వమువారు ఈ శాస్త్రములను ప్రచారంకలకము చేయుటకై అనేక విధముల ప్రయత్నిస్తున్నారు. ప్రజలు కూడా ఈ వైద్యములను విస్మరించక వాటి ఉపయోగాన్ని పొందుటకు ప్రయత్నింపవలెను. ఈ వైద్యమున చెప్పినటువంటి దినచర్య, ఋతుచర్య, మొదలగు ఆరోగ్య సూత్రములు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు ప్రయత్నింపవలెను. మంచి నడవడికతో ఎవరి ఆరోగ్యము వారు కాపాడుకొనుట నాగరికుడైన ప్రతి యొక్క పౌరుని కర్తవ్యము. అవుడే సంతుష్టమనందరి అందరి వ్యక్తుల ఆరోగ్యము పెంపొందిన వీలగును ఆరోగ్యమైన శరీరము శక్తిని మానసికశాంతికి దారితీయుంది. తద్వారా సంశుద్ధి. ఆత్మవిచారము కలుగుటకు వీలవుతుంది.

దేహశుద్ధి తర్వాత దేశశుద్ధి చాలా ముఖ్యము పరిసరములు చక్కగా పెట్టుకొనునంతవరకు ఆరోగ్యము తుంటుపడి యుండును. మన పల్లెలలో ఇప్పటికీని శుభ్రముగా ఇంటి ముందు కనువుచిమ్మి, పేడ నీళ్ళుచల్లి ముగ్గులు పెట్టుట మనము చూస్తున్నాము. పేడనీళ్ళు చల్లుటవలన మూగి యుండని క్రిములు నాశనమగుటయేకాక దుమ్ము లేచి వ్యాప్తిచెందుటకు అవకాశముండదు. నవ నాగరికమగు పట్టణములందలి వాతావరణము పట్టణములయందు మూసిని అరికట్టగల జీవన సంప్రదాయములు లేకపోవుటయే. ప్రాచీన కాలమున పల్లెలకు పట్టణములకు వుండవలసిన దూరము వాటి పరిమితి మొదలగునవి నిర్ణయింపబడినవి. ఇవి కొట్టివ్యాయి అట్టడుగ్రమున చూడవచ్చును. అంతేకాక నైసర్గికంగా కొన్ని ప్రాంతములనుదోషభూయిష్టము లని నిర్ణయించివాటికి తగిన విధంగా ఆహార విహారములను మార్చుకొనవలెనని ఆయుర్వేదము చెప్పుచున్నది. జాంగల దేశమున పత్యమగు ఆహారము అనూపదేశమున, అనగా జల ప్రాంత స్థానములందు పథ్యము కాకపోవచ్చు. కావున ప్రజలలో ఈ ప్రాచీన ఆహార విధానముల గురించి తెల్పి ఆరోగ్యాన్ని మనము సంరక్షించవలసియున్నది.

మానవుడు రోగపీడితుడైనపుడు తరచుగా ఆ వ్యాధినివారణకు ఉపయుక్తమగు మూలికలు ఆయాప్రాంతములలోనే లభ్యమగునట్లు ప్రకృతియే ఏర్పరచినది. కావున మాందలికముగా లభ్యమగు ఓషధి సంపదను పర్యవేక్షణ చేసి ప్రతిగ్రామమునందును అట్టి మూలికలచేమూలికవనములను పెంపొందింపజేసియుంచినచో ప్రతిపౌరుడు కృతికములైన మందులకుపోక సహజములగు మూలికలచే ఆరోగ్యమును కాపాడుకొనుటకు వీలగును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇటువంటి స్కీములను గురించి ఆలోచించుచున్నది. అనేకములగు ఆయుర్వేద ఫార్ములాలు ఇటు ప్రభుత్వ పరంగా నైతేనేమి, అటు ప్రత్యేకరంగమున నైతేనేమి ఆంధ్రదేశమున పెలసి ఉత్తమముగు ఆయుర్వేద. యూనాని మందులను తయారు చేయుచున్నవి ఇవి ప్రజాదరణపొంది వ్యాపారమున శక్తిగా అభివృద్ధిలోకి వచ్చుట ముదావహముగా నున్నది.

కవిగాడప్ప శతకము

(శివ పేజీ తరువాయి)

శ్రీ మామిండ్ల రామగోపుగారు.

దనియాలజాతి బ్రతుకెను
ధన భూతము గజ్జెగట్టి కాండవ
మాడెన్
వసదిబడి మూలై ధర్మము
కనిపించదు కనికరమ్ము కవి
గొడప్పా!

డా॥ సి. నారాయణ రెడ్డిగారు మానవత్వమును అన్వేషించుటలో, ఎంతటి ఆవేదనపడ్డారో శ్రీ మామిండ వారు కనికరమును కనుగొనుటలో నేటి సంతమున అంతకన్నా ఎక్కువ బాధపడ్డట్టు పద్యముద్వారా తేటమగుచున్నది.

"ప్యూమరు" పెల్యాట్ జేసిన
వానికి బడవేయు ముంబుల వది
రూపాయల్
లేనిది 'గేటు'ను దెబ్బకు
'కానూన్' జూపించుగాన కవి
గొడప్పా!

వాస్తవమేకదా నేటి సంతమలో జరుగుచున్నది అంతా యింతే కదా!

పంతకులి దేశమనెడు
మంతమునకు బట్టినట్టి మద
మంక్రాణముల్
లంచాల దొరల కంపెను
కంచరగాడిదలు పేలు కవి
గొడప్పా!

లంచాలను పుచ్చుకొనెడి దొరల బ్రతుకు కన్నా గడ్డిమేసే కంచరగాడిదల జీవితం ఎంతో నయమని అభిప్రాయపడ్డారు. నిజమునకు ఇటువంటి పనులపుకన్నా గాడిదలే నయము కాదా!

మెల్లగ దొండలు నూపర
చెల్లులుగా మాటినటుల వెంగళి
కూళల్
పల్లెల పట్టణముల బల్
కల్లరి దొరలై వెలసిరి కవి
గొడప్పా!

రామరాను తొండ ఊసరవెల్లిగా రూపు రేఖలను దిద్దుకున్నట్లే పనికి మాలిన నాయకులు పల్లెలలో పట్టణములలో తలామణి అవుతున్నారు అని కవి ఆందోళన చెందుతున్నాడు.

అదే కోవకు చెందిన ఈ పద్యము తిలకింపండి—

"బ్రాంది పెగ్గులు" స్వర్గము
నందింపగ నాయకులు మహా
నందమునన్
గాంధీ మూర్తమును విడిచి
గాండరగోళమున బడిరి కవి
గొడప్పా!

గాంధీజీ భక్తులమని ఉపన్యాసములు దంచేస్తున్న గాంధేయవాదులు "బ్రాంది"కి దాసులై క్లబ్బులలో క్రిక్కిరిసిపోతున్నారు. అంధకారమున ప్రేలాడుతున్న గిల్బిలాంపకి నిజమునకు నూటికి ఆరువంతి మంది ఈమార్గమునే అనుసరిస్తున్నారు. కాదంటారా?

తమశ్చాంధకారమైన కవితలలోనే రామగోపుగారిది అందెవేసిన చేయి. వారు ఏ పద్యముద్వారానైనా హాస్యమో, అదిక్షేపమో తాజికినళాయుతుంటుంది.

ఉదాహరణకు:—

గోశాలు నింపుకొనుచు
గోతము లాడెదరు ప్రజల గోతుల
దీర్చన్
నేతలకు దీటు లెక్కడ
భ్యాతులు నేతలను తన్ను కవి
గొడప్పా!

పొట్టలు పోసుకోవడానికి నాయకత్వము చేతురుకాని ప్రజలబాధలు బాపటానికికాదు. అయినా వారికి తీరికెక్కడ

దండించి నాలు తన్నిన
దండిమగలు దండగలకు
దండమ్మిడుచున్
దండుగ.....

.....దావమ్ములికరు కవి గొడప్పా!

తన్నిన వానికే దండమునెట్టి భూకపితురు కాని దానివి అనే వాని కి కాదెను నూకలివ్వరు. కళ్ళ ఎదటిదో బట్టే వానిది అనెడి జాతీయమును జనికి తెస్తున్నది. ఈ పద్యము చెడపక చేలిపించబడిన ఈ దిగువ పద్యమును స్మరింపచేస్తున్నది.

హూ.....రూకలిత్తురు
నాకంటే నేమి యియరు నా
కొడుకులయా
హూ.....పుణ్యమెరిగెను
కాకోదర కుందవరపు కవి
గొడప్పా

కోడలికి బుద్ధి చెప్పిన
చేదెయు యొక కోడెకాని జేరిన
తంగిన్
మూడుడు పీతలు నుడివియు
గాడపు తెలుగుళ్ళ చిత్రము కవి
గొడప్పా!

కోడలికి బుద్ధి చెప్పిన అత్తయే ఒక కోడెగానిలో సహవాసము చేసినట్లు మూర్ఖుడు ఇతరులకు ఎన్ని నీతులు చెప్పినా తాను మాత్రము ఆచరించక తనపాత పద్ధతినే అవలంబించును. ఒక సాహిత్య విమర్శకు తప్పట్లు మన దేశములో నీతులకు ఏ మాత్రము కొదువలేదు. అవసరమనుకుంటే పద వలపై విదేశాలకు నైతికము ఎగుమతి చేయవచ్చునట.

పట్టణ నీధుల తోడల
బట్టపగలు దోచుకొనెడి కవి
తనమునకున్
పట్టుకొనెడి దొర పొగడిన
గట్టా! దిక్కేది మనకు కవి
గొడప్పా!

ఈ పద్యము రక్షక భటుల గొప్పతనాన్ని రచ్చకీడుస్తున్నది. దారి దోపిడీ చేస్తున్న దగుల్బాజీలాలాచీ తనాన్ని వ్యక్తపరచుచున్నది.

ఇలానే శ్రీ రామగోపుగారి ప్రతి పద్యము నీతికి అలవాలమై అస్వాదించే వారికి అమితానందాన్ని అందిస్తున్నది

నీ నడక మంచిదైనను
నీ నీడనె దర్శనులకు నీతిజ్ఞుడవై
మాను మహంకారము కొర

(మిగతా 6 వ పేజీలో)

దీర్ఘరోగులకు ఉత్తమసిద్ధవైద్యం

హస్త ప్రయోగం అంగం చిన్నది, అవసర కాలమందు అసంతృప్తి, శుక్ర నష్టము నపుంసకత్వము హెర్నియా తర్పువ్యాధులు. పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. పరిటీజం (బుడ్డి) మాత్ర వ్యాధులు అపరేషన్ లేకుండా రండి డా॥ దేవరః ఫోన్:551. మార్వాడీగుడి వద్ద తెనాలి బ్రాంచి 9-డి. శివాజీ స్ట్రీట్ మద్రాస్-17

పూర్తి యౌవనం పొందండి

పూర్తి అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును, నరముల బలహీనతకు పెంటనే 30 సం॥ నుండి ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ చౌదరి (రిజిస్టర్డు) ని సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. కలుసుకునే సమయము: ఉ॥ 9.00 గం॥ నుండి 1.00 వరకు సా॥ 5.00 గం॥ నుండి 8.00 వరకు

రాయల్ డిస్పెన్సరీ

శవరంగ్ టాకీస్ ఎదుట, బాందాగార్డ్ హైదరాబాదు ఎ. పి.

డిస్పెన్సరీ ఆదివారముతోటా పనిచేయును

ఉచితం!

అద్భుతమైన 12 బహుమతులు!

ఎగ్జిబిషన్‌లో గోషామహాల్ గేటువద్ద గల మా స్టాలులో

ప్రతి 100 గ్రా. ప్యాకెట్

లాసా టీ

లంసా టీ

కొనుగోలుపై వింత బహుమతులు!

U-FOAM

విలాసానికి యు-ఫోమ్ ఉత్పత్తులు

ప్రత్యేక ఎగ్జిబిషన్ ధరలు

15—30% తక్కువ

పాప్యులర్ మాట్రెసెస్	—	295-00
అజంతా మాట్రెసెస్	—	340-00
ట్రావెలింగ్ కిట్	—	105-00
లేటో (లీప్ మెంట్)	—	95-00
దిండు —		
లార్జ్ కవర్	—	23-00
అనీకవర్	—	20-00
మీడియం కవర్	—	17-00
అన్‌కవర్	—	15-00

న్నిపైజల్లో దు: 10/—లనుండి హూర్తి ఫోమ్ కుషన్స్

ఇది ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆఫర్

ఈ ధరలు 10-2-1976 వరకు వుంటాయి.

నేడే యు-ఫోమ్ స్టాల్‌కు వెళ్ళండి:

లభ్: ఇండస్ట్రియల్ సర్వీసెస్ కంబైన్స్

125, ఎమ్. జి. రోడ్, సికింద్రాబాద్.

యు-ఫోమ్-అసలైన పాలీరీథన్ ఫోమ్

U-FOAM



మెరిసే ఆకుపచ్చని అరిటాకూ
మధ్యగా స్ఫటికం లాగా బంగారుతీగల వరి అన్నం
నల్లగా నవనవలాడే గుత్తి వంకాయ కూర
చూస్తే తినేసే పచ్చని నల్లని గోంగూర పచ్చడీ
ఎర్రగా వర్రగా ఊరిట పాకుతూన్న అవకాయా
పసుపు పచ్చని పూలకుప్పలాంటి పులిహోరా
మధ్యలో పచ్చని కర్వేపాకూ, ఎర్ర మిరపకాయలూ
కరిగిన బంగారంలాంటి పరమాన్నం
గిన్నెలో వెండి దిమ్మలాంటి పెరుగు
భోజనం ఒక రంగైన రుచి

అంతా రంగుల మయం



నెరోలాక్

రంగు మన జీవితంలో ఒక సమగ్రమైన భాగం—నెరోలాక్

U-GIA-13

ఆంధ్రప్రదేశ్ సినీ ఎగ్జిబిటర్ల సదస్సు

ఆహ్వానం

ఎగ్జిబిషన్ పెట్టరాదని నిర్ణయం చేయబడిన వివిధ ఇబ్బందులను చర్చించే నిమిత్తం ది హైదరాబాదు స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, సికింద్రాబాదు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వుండిన సినీ ఎగ్జిబిటర్ల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశం 1976 ఫిబ్రవరి 2వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3-00 గంటలకు ది హైదరాబాదు స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, 3-4-164, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు-500003 (ఫోను నెం. 72880) కార్యాలయంలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ఎగ్జిబిటర్లందరూ దీనిని వ్యక్తిగత ఆహ్వానంగా భావించి ఈ సమావేశానికి హాజరుగుటకు వీలు కల్పించుకొని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది.

ప్రెసిడెంట్ :

ది హైదరాబాదు స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్